మేంటి'' అంటూ గిన్నెలు త ముతూ మాట్లాడు తూన్న మాటలు వింటూన్న వాసుకి బోధివృక్షం క్రింద బుద్ధుడికి జ్ఞానోదయ నట్లయింది.

నిజమే పెరటిచెట్టు అని  సన కాబట్టి పదిరో జులైనా తగ్గలేదు. అమ్మ ద ర మందు తీసుకు మంటే తను ఆఫీసుకి శలవు ట్టి మంచమెక్కే పరి స్థితే ఉండకపోనేమో! అమ్మ ఇచ్చిన మందులతో వారంలో రాములమ్మ కొడుకు హాయిగా తగ్గి ఆడు కుంటున్నాడు. తను అమ్మ పెరటి మొక్కలనీ చేసిన నిర్లక్ష్యానికి చెంపలేసుక ి బుద్ధిగా తల్లి దగ్గర కొచ్చి ''అమ్మా నాకు ఇయ్యమ్మా పసరు'' అంటూన్న కొడుకుని చూసి ఆశ్చర్యంతో ''అలా గేం ఇపుడే ఇస్తా ఉండు'' అంటూ పెరట్లో మొక్క లలో ఏవేవో తీసి వాటి రసం పిండి మజ్జిగ కలిపి ఇచ్చింది కొడుక్కి.

''నీ చేత్తోనే పట్టించమ్మా'' అంటూన్న కొడు కులోని మార్పుకి కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ మందు పట్టించింది భానుమతి.

వేసుకున్నదే తడవుగా నెమ్మది నెమ్మదిగా తగ్గుతూ పదిరోజులకి పూర్తిగా తగ్గి ఆరోగ్యం కుదుటపడింది.

తేలికపడ్డ మనసు, ఆరోగ్యం కుదుట పడ్డంతో వచ్చిన ఆనందంతో ఆఫీసుకెళ్తూ మనసులో అను కున్నాడు వాసు. 'ఆకు పసరని పెరటి చెట్లని నిర్లక్ష్యం చేయడం, పైగా ఏం చదువుకుందని పసరి స్తోందని తల్లిని హేళన చేయడం తన తెలివితక్కు వకి నిదర్శనం' అనుకుని ఆప్యాయంగా మందిచ్చి తనని క్షమించిన తల్లికి మనసులోనే కృతజ్ఞతలం దించుకున్నాడు వాసు.

**-జి.ఎస్. ప్రభావతి** (హైదరాబాద్)



# ఆలోచన

కారు పార్క్ చేసి బీచ్ వైపు అడుగులేస్తున్న నేను ''సార్... సార్'' అ పిలుపునకు తిరిగి చూసాను.

చింకి నిక్కరు, బనీన్లో చేతిలో ఓ పాత గుడ్డతో దర్శనమిచ్చాడు ఓ కుర్రాడు.

''సార్ సార్ పొద్దుటి నుండీ ఏమీ తినలేదు సార్. మీరైనా మీ కారు తుడిపించుకోండి సార్ ..'' వేడుకున్నాడు.

కారుకేసి ఓసారి దృష్టి సారించాను. ఏమంత దుమ్ము కొట్టు కుని లేదు. ప్రొద్దున్నే తుడిపించాను. అవసరం లేదని వాడితో చెప్పి ముందుకు సాగాను. వడుస్తున్నానన్నమాటే గానీ నా ఆలోచనలు ఇందాక చూసిన ఆ కుర్రాడి చుట్టూ పరిభ్ర మించసాగాయి.

ఉదయం నుంచీ ఏమీ తినలేదంటున్నా డు కదా అని వాడిచేత కారు తుడిపించి ఎంతో కొంత ఇస్తే బాగుండే దేమో! అయినా వాలాం టి వాళ్ళు ఇలా జాలిపడ బట్టే ఈ పిల్లలిలా చదు వుకోకుండా జులాయిగా తిరుగుతూ, ఏదో క మిషతో పని చేసినట్లు నే స్తూ డబ్బులు వసూలు చేసి కులాసా జీవితం గడ పుతున్నారు. మరో వైపు ప్రభుత్వం, బీద పిల్లల విద్యకోసం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలు బూడి లో పోసిన పన్నీరవుతు న్నాయి.

''సార్... సార్'' అ పిలుపునకు మరోసారి ఈ లోకంలోకి వచ్చాను. ఆ పిల్లాడు నా వెనకే వస్తు న్నాడన్నమాట. నేను గమనించనే లేదు.

''అక్కరలేదని చెప్తుంటే వినిపించ్దూ... అసల యినా ఇంటి పట్టునుండి చదువుకోకుండా ఎందు కురా నీకీ పనులు?'' ఒక్క కసురు కసిరాను. ఆ కుర్రాడు మొహం ఇంత చేసుకుని వెళ్ళిపోయాడు.

ఇలా ప్రతీ ఒక్కరూ ఇలా ఉంటేనోనీ వీళ్ళకి బుద్ధి రాదు. నన్ను నేను అభినందించుకున్నాను.

బీచ్‌లో కాసేపు సముద్రపుటలలను పరికిస్తూ కూర్చుని లేచి ఇంటి దారి పట్టాను. ఇంతలో దూరంగా ఓ గుంపు కనపడింది. అందరూ చాలా ఆవేశంగా ఉన్నారు. సహజమైన క్యూరియాసి టీతో నేనూ అటుకేసి అడుగులేసాను. దగ్గరకెళ్ళి ఒకాయనని అడిగాను సంగతేంటని. ''ఓ పిల్లవా డండీ, ఈయన పర్సు కొట్టేశాడండీ, అదృష్టం బాగుండబట్టి వాడ్ని పట్టుకున్నాం'' అన్నాడు.

ఎవరా అని గుంపులోకి తొంగి చూశా.

అంతే... ఒక్కసారి ఉలిక్కిపడ్డాను. వాడు ఎవరో కాదు. ఇందాక నా కారు తుడుస్తానన్న కుర్రాడే.

నా మనసు చివ్వుక్కుమంది. ఇందాక నేను కారు తుడిపించు కునుంటే అతను ఈ పనికి తలపడి ఉండే వాడు కాదని నా మనసు పదే పదే చెప్ప సాగింది.

ఆ పిల్లవాడి వైపు చూసాను.

ఆ కళ్ళల్లో భావాలు ఎన్నెన్నో!

ఈ లోకంపోకడ గురించి నన్ను నిలదీసి ప్రశ్నిస్తున్నట్లున్నాయి వాడి చూపులు.

పని చేసుకుని బ్రతుకుదామంటే పని దొరకదు. అలా అని అడుక్కుతింటే హర్షించదీ సమాజం. దొంగతనం చేస్తే అసలే ఒప్పదు. మరి మనుగడ సాగించటం అంటే ఏం చేయాలి? ఇదే ప్రశ్న ఆ కుర్రవాడి కళ్ళల్లో ప్రతి ఫలించింది. ఈ ప్రశ్నకు జవాబు తెలిస్తే బహుశా ఈ ప్రపంచంలో ముష్టివాళ్ళు, దొంగలూ ఉండి ఉండే వారు కాదేమో!

**-మాధవపెద్ది ఉష** (హైదరాబాద్